# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు...

### - మాల సంఘాల జేఏసీ చైర్మన్ మాందాల భాస్కర్..



ఏ ఎం న్యూస్ ఓయూ:
ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా మాల సంఘాల జేఏసి మాల స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ మాందాల భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే అడ్లూరి లక్ష్మణ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే నిన్న మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం ముగిసిపోయిందని వాక్యానించడం తగదని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వలన 58 కులాలు గత ఐదు నెలలుగా ఎలాంటి అవకాశాలు లేకుండా నష్టపడుతున్నారో మందకృష్ణ కి కనపడటం లేదని ఎద్దేవా చేశారు.30 ఏండ్లు సామాజిక ఉద్యమాలలో, దళిత ఉద్యమాలలో ఉన్న మందకృష్ణ మాదిగ ఇలా మాట్లాడటం వలన ప్రజాస్వామ్యమే సిగ్గుపడుతుందని గుర్తు చేస్తున్నాం.ఎస్సీ వర్గీకరణ వలన తెలంగాణ రాష్ట్రంలో మందకృష్ణ మాదిగ,రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిలు మాత్రమే సంతోషంగా ఉన్నారని మండిపడ్డారు. మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు మాట్లాడుతూ భారత దేశంలో దళితులకు రక్షణ కరువైందని తెలియజేశారు భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే అడ్లూరి లక్ష్మణ్ వివేక్ వెంకటస్వామి పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలియజేస్తూ ఇప్పటికైనా అడ్లూరి లక్ష్మణ్ ఎలాంటి భేషజాలకు పోకుండా వివేక్ వెంకటస్వామితో కలిసి దళితుల అభ్యున్నతికి అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ అధ్యక్షులు చెరుకు రామచందర్, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బెర బాల కిషన్, మాస శేఖర్, అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు, అంజిబాబు,కొప్పుల అర్జున్, ఎలుకల నర్సింగ్, వొరేం సాగర్, మాదాసు సునీల్, మోహన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఏకంగా 48 మందిని రిజెక్ట్ చేయడం అనేది దారుణం

### - ఔటా అధ్యక్షుడు ప్రొఫెసర్ మనోహర్

ఏ ఎం న్యూస్ ఓయూ:
సి ఎ ఎస్ ప్రమోషన్లలో యూనివర్సిటీకి సంబంధించిన 48మంది అధ్యాపకులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఔటా అధ్యక్షుడు ప్రొఫెసర్ మనోహర్ మండిపడ్డారు. అధ్యాపకులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద పలువురు అధ్యాపకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఔటా అధ్యక్షుడు మనోహర్ మాట్లాడుతూ ఇంటర్వ్యూలలో వారి పనితీరు బాగాలేదని రిజెక్ట్ చేయడం సమంజసం కాదన్నారు. గడిచిన 50 సంవత్సరాలలో ఏ అధ్యాపకుడిని కూడా ఈ విధంగా రిజెక్ట్ చేసిన దాఖలాలు లేవన్నారు. గతంలో ఒకరిద్దరిని ఏవేవో కారణాల వల్ల రిజెక్ట్ చేశారు. కానీ ఈసారి ఏకంగా 48 మందిని రిజెక్ట్ చేయడం అనేది దారుణం అన్నారు. ఉత్తమ అధ్యాపకులకు, ఉత్తమ పరిశోధకుడికి ఇవ్వకుండా ఎలాంటి పనితీరు లేని కొంత మంది అధ్యాపకులకు ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని అర్హతలు ఉన్న అధ్యాపకులను రిజెక్ట్ చేయడం బాధాకరమైన విషయం అన్నారు. ఓయూ అధికారులు అధ్యాపకుల విషయంలో ఇంటర్వ్యూలు సరిగా చేయలేదని కుంటి సాకులు చెబుతూ రిజెక్ట్ చేసారని అన్నారు. రిజెక్ట్ చేసిన అధ్యాపకులలో అర్హత ఉన్న ప్రతీ అధ్యాపకులకు ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వానికి, ఉస్మానియా యూనివర్సిటీ విసికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు వెంకటేశ్వరరావు, వెంకట్ దాస్, నతానియేలు అధ్యాపకులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ విస్తరణలో మోర్చాల పాత్ర కీలకం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



బాజాపా విస్తరణలో మోర్చాల పాత్ర అత్యంత కీలకమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గంలోనీ వివేకానంద నగర్ డివిజన్, కూకట్ పల్లీ పార్ట్2 పాపిరెడ్డి నగర్ డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి, బాలు యాదవుల అధ్యక్షతన డివిజన్ లోని మోర్చాల అధ్యక్షులను నియమించిన సందర్భంగా బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని వారి కార్యాలయంలో మోర్చాల యొక్క నూతన అధ్యక్షులతో వచ్చి మర్యాదపూర్వ కలిశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు నూతనంగా బాధ్యతలు స్వీకరించినటువంటి మోర్చాల అధ్యక్షులను, కమిటీ సభ్యులను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ విస్తరణలో మోర్చాల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి డివిజన్ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. బిజెపి సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసే బాధ్యత మనందరిదనీ ప్రతి మోర్చా సభ్యుడు సమాజ సేవను ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తే తప్పక పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. అలాగే పార్టీకి శక్తినిచ్చే యువత మహిళలు బూత్ స్థాయి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజల మధ్య బిజెపి ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి, బాలు యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, రాజిరెడ్డి,అక్కినపల్లి సాయి, నర్సింగ్, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బాగుంటేే ప్రభుత్వం బాగుంటుంది

### - ఓట్ చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లండి

### - టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



పార్టీ బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందని తద్వారా సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రజలకు మరింత చేరువవుతాయనీ టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. ఏఐసిసి అగ్రనాయకత్వం ఇచ్చిన ఓట్ చోర్ కార్యక్రమం పై తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కల్పించే ఉద్దేశంతో బుధవారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జిలతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు బ్లాక్ అధ్యక్షులు ,డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందని తద్వారా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయి అన్నారు. ఓటు చోరు కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. పార్టీ పెద్ద ఎత్తున తీసుకున్న ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గం నుంచి లక్ష మందితో సంతకాల సేకరణ చేయాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. ఇందుకు నాయకులు కార్యకర్తలు గట్టిగా కృషి చేసి మన మీద అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

ఏ ఎం న్యూస్ శేర్లింగంపల్లి :



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పంతొమ్మిది లక్షల ఏనభై వేల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జి. రవి, గోపి, ఆంజనేయులు, నారాయణ, చిన్న కన్న, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, రాజు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి దీపోత్సవ వేడుకలకు ఎర్రబెల్లి సతీష్ రావుకు ఆహ్వానం

ఏ ఎం న్యూస్ శేర్లింగంపల్లి :



కార్తీక మాసం సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావుని ముఖ్య అతిథులుగా పాల్గొనాలని పండితుల బృందం బుధవారం కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్తీక మాసం సందర్భంగా గాజులరామరం లో శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరీదేవి సిద్ధిపీఠం వారి ఆధ్వర్యంలో ఈనెల 24 నుండి 28 వరకు జరగనున్న కోటి దీపోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కోరారు. ఆహ్వాన పత్రికను అందజేసిన వారిలో పండితులు కజ్జపు అఖిలేశ్వర్ శాస్త్రి, తిరునగిరి నరేంద్ర ఆచార్యులు, వారి వేద పండితుల బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లిలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



కూకట్పల్లిలోని తిమ్మారెడ్డి వారి వివాహ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బుధవారం పాల్గొన్నారు. తిమ్మారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి విజయ భారతిల ఆహ్వానం మేరకు నిజాంపేట్ కోలన్ రాఘవ రెడ్డి గార్డెన్స్‌లో జరిగిన వారి కుమార్తె భవ్య రెడ్డి అల్లుడు పవన్ కుమార్ రెడ్డిల వివాహ వేడుకలో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొ ని నూతన వధూవరులను అభినందించి నిండునూరేళ్ళు సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు.

## ఉమ్రా యాత్రను ముగించుకొని హైదరాబాదుకు చేరిన సయ్యద్ అబ్దుల్లా హుస్సేన్ సల్మాన్ దంపతులకు శుభాకాంక్షలు

ఏ ఎం న్యూస్, గోదావరిఖని :






జమాత్ ఇ ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ - నాయకులు - సయ్యద్. రహ్మతుల్లా హుస్సేనీ 4 నల్గువ కుమారుడు, ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ - పెద్ద అల్లుడు - సయ్యద్ అబ్దుల్లా హుస్సేన్ సల్మాన్-అర్షియా గుల్జార్-( జీవిత భాగస్వామి) - సౌదీ అరేబియా లోని మక్కా మహానగరానికి , మదీనా నగరాని కి ఉమ్రా యాత్రకు ముగించుకోని. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాద్ హైదరాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికినవారిలో వారి పేరెంట్స్ మాట్లాడుతు ఉమ్రా యాత్ర చేసిన సందర్భంగా శుభాకాంక్షలు టెలిపి చిన్న వయసులోనే గొప్ప విధిని నిర్వర్తించడం అదృష్టవంతులకే దక్కుతుంద ని వారి అమ్మానాన్నలు రహమతుల్లా హుస్సేనీ కుటుంబ సభ్యులు,కలీముల్లా హుస్సేని, అజ్మతుల్లా హుస్సేనీ, ఉబెదుల్లా హుస్సేని , తదితరులు విమానాశ్రయంలో స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు.వారి ఉమ్రా యాత్ర దిగ్విజయంగా ముగించుకొని క్షేమ0గ హైదరాబాద్ వారి నివాసంలో మొక్కలను బహుకరించిన ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ కుటుంబ సభ్యులు,గౌస్ పాషా, రజియుద్దీన్, అఫ్రోజ్ మహమ్మద్ హంజా, ఎస్.ఐ.ఓ. స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనిజేషన్- జాతీయ కార్యదర్శి - వసీవుల్లా కుటుంబ సభ్యులు (వారి సోదరుడు) క్షేమంగా చేరినందుకు అందరు అల్లాహ్- శ్రుష్టికర్తకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏ.ఎం.న్యూస్ చెప్పిన కథనాన్ని నిజం చేసిన (వి. నవీన్ యాదవ్ కె టికెట్) ఢిల్లీ ఎ.ఐ.సి.సి పెద్దలు

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :


వి. నవీన్ యాదవ్ కే టికెట్ ఇవ్వవచ్చు అని అభిప్రాయపడుతున్న రాజకీయ విశ్లేషకులు..
5 Sep 2025
https://www.amnews7.com/clip/387

గతంలో వచ్చిన మెగాస్టార్ చిరంజీవి నటించిన ఠాగూర్ చిత్రంలో పోలీసులు ఠాగూర్ ని పట్టుకోవడానికి వ్యూహాల గురించి చర్చిస్తున్న సమయంలో కిందిస్థాయి సిబ్బంది అయినా ఒక పాత్ర ఉంటుంది ఠాగూర్ ని గురించిన సమాచారం అతను చెప్తున్నా వినకుండా అతని వివిధ పనులు చేపిస్తూ అతన్ని లైట్ తీసుకుంటారు చివరిలో అతను చెప్పింది నిజమే అని పోలీస్ అధికారులు ఆశ్చర్యపోతారు అదే క్రమంలో ఏఎం న్యూస్ చెప్పిన కథనం గురించి చదివిన కొంతమంది లైట్ తీసుకున్నారు ఈరోజు(8/10/2025) కథనం నిజమైంది విషయానికొస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కాంటెస్డ్ ఎం ఎల్ ఎ అభ్యర్థి, వి.నవీన్ యాదవ్ కు (త్వరలో జరగబోయే ఉపఎన్నిక సందర్భంగా) ఎం ఎల్ ఏ అభ్యర్థి టికెట్ వస్తుందని ప్రధాన పత్రికల నుండి కథనాలు వచ్చాయి అదే క్రమంలో గత నెల ( సెప్టెంబర్) 25వ తారీకు 2025 రోజున వచ్చిన కథనాన్ని నిజం చేశారు ఏఐసిసి( ఢిల్లీ ) పెద్దలు. ఏ.ఎం. న్యూస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ఏడు డివిజన్లో ఉన్న రాజకీయ విశ్లేషకులు, సీనియర్ నాయకులు తో కలిసి వారి అభిప్రాయాలను తీసుకొని వి. నవీన్ యాదవ్ కి అవకాశాలు మెండుగా ఉన్నాయని వచ్చిన కథనం ను నిజం చేశారు ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ (ఏఐసిసి) పెద్దలు.

## ఘనంగా కుందారం గణేష్ చారి జన్మదిన వేడుకలు

### - హాజరైన ప్రముఖులు..

ఏ ఎం న్యూస్ ఓయూ:



బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి జన్మదిన వేడుకలు బుధవారం సైనిక్పురిలోని బీసీ కుల సంఘాల కేంద్ర కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు పోలీస్ కమిషనర్ కిరణ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ వెంకటాచారి, వేములవాడ మదన్మోహన్, సుంకోజు, బాచుపల్లి రమేష్, తాటికొండ శ్రీరాములు, కృష్ణమాచారి,నాగరం భాస్కరాచారి, అశోక్ చారి బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు హాజరై గణేష్ చారి కి బర్తడే విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ వాదం నినాదం గల్లీ నుండి ఢిల్లీ దాకా తీసుకెళ్లడంలో గణేష్ చారి ముఖ్యపాత్ర పోషించారని కొనియాడారు. జనాభా దామాషా ప్రకారం వాటా, రిజర్వేషన్ల కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని చివరికి బీసీ వాదమే ఎజెండాగా దేశవ్యాప్తంగా మారిందని తెలిపారు. దేశంలో రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి మన్ననలు పొందారని, అలానే ఇద్దరు ప్రధానమంత్రులు, రాష్ట్రంలో పదిమంది ముఖ్యమంత్రులతో అనేక సమస్యలపై మాట్లాడిన అనుభవం ఉందన్నారు. గణేష్ చారి సేవలు బీసీ వర్గాలకు విశ్వకర్మలకు చాలా అవసరమని ఇక ముందు కూడా సామాజిక ఆర్థిక రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని అందుకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. అంతకుముందు బర్డే సందర్భంగా కేంద్ర కార్యాలయం వద్ద జిహెచ్ఎంసి కార్మికులకు గణేష్ చారి బట్టలు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, రమేష్, సుంకోదు రమేష్ చారి, మేడం శంకరాచారి, నరసింహ చారి, అశోక్, బ్రహ్మం, నరసింహ చారి, పడకండి శంకరాచార్య, బిక్షపతి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కియాన్స్ వెంకట సాయి హనుమ 5వ పుట్టినరోజు ఘనంగా జరిపిన తల్లిదండ్రులు

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :






పుట్టినరోజు పండుగను కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవడం ఆనవైతిగా వస్తున్న రోజులలో ఐదో సంవత్సరం పుట్టిన రోజు అనేది పిల్లల జీవితంలో ఒక ముఖ్య మైన మైలురాయిని చేరుకున్నారని సూచిస్తుంది ఈ పుట్టినరోజు ను ఐదో పుట్టిన రోజు లేదా పిల్లల ఐదవ జన్మదినం అని అంటారు ఈ వయసులో పిల్లల శారీరక మానసిక సామాజిక అభివృద్ధి కీలక దశలో ఉంటుంది కాబట్టి ఈ ఐదవ పుట్టినరోజు వేడుకలు చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి . పిల్లల ఐదవ సంవత్సరంలో ప్రవేశించినప్పుడు వారు భాష నేర్చుకోవడం సామాజిక బంధాలు ఏర్పరచుకోవడం నైతిక విలువల గురించి తెలుసుకోవడం వంటి అనేక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారు అలా అదే క్రమంలో సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండు పడకల సముదాయం ఫేస్ 1 ( కెసిఆర్ నగర్ ఫేస్ 1) ఏడవ బ్లాక్ లో ఉంటున్న వేణుగోపాలస్వామి, పద్మావతి పుణ్య దంపతుల కుమారుడు కియాన్స్ వెంకట సాయి హనుమ 5వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా వారి తల్లిదండ్రులు కియాన్స్ పుట్టినరోజు(8/10/2025 ) వేడుకను ఒక పండుగలా కుటుంబ సభ్యుల,7 వ బ్లాక్ వాసుల( ముఖ్యంగా మహిళలు), చిన్న పిల్లల మధ్య ఘనంగా జరిపారు ప్రత్యేకంగా వారు తెప్పించిన కేక్ ను కియాన్స్ వెంకట సాయి హనుమ తో కట్ చేపించి అమ్మ పద్మావతి కియాన్స్ కి తినిపించారు ఈ పుట్టిన రోజుకు వచ్చిన ప్రతి ఒక్కరు కియాన్స్ వెంకట సాయి హనుమ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు. తన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా వారి తండ్రి వేణుగోపాల స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సంక్షేమానికి కట్టుబడిన ఏకైక పార్టీ కాంగ్రెస్

### - సీనియర్ నాయకులు సంజీవరావు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :




పేద ప్రజానీకానికి సేవలందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సీనియర్ నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు పేర్కొన్నారు. బుధవారం సంజీవరావు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని, విశ్వనాథన్ ని,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్ననరు పొందుతున్నారన్నారు.

